రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



# మేడ్చల్ ఓఆర్ఆర్‌పై రోడ్డు ప్రమాదం

## యువకుడు మృతి, మరొకరికి గాయాలు

**మేడ్చల్, జనవరి 31, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిగ, మరొకరికి గాయాలైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని అంబర్‌పేటలో నివాసముంటున్న సంగారెడ్డి జిల్లా రాయకోడ్ గ్రామానికి చెందిన పంపడ్ సంఘమేశ్వర్(21)తో పాటు అఫ్జల్‌గంజ్‌లోని ఉస్మాన్‌గంజ్‌కు చెందిన సుభాష్ (32)లు శుక్రవారం ఉదయం కారులో శామీర్‌పేట్ నుండి దుందిగల్ వైపు ఔటర్‌రింగురోడ్డులో వెళుతున్నారు. మేడ్చల్ మండల పరిధిలో ముందు వెళుతున్న లారీ డీ కొట్టారు. దీంతో సంఘమేశ్వర్ అక్కడికక్కడే మృతి చెందగా, సుభాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గద్దర్‌కు ఘన నివాళి



గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

**మేడ్చల్, జనవరి 31, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ కెరటం గద్దర్ జయంతి వేడుకలను మేడ్చల్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ మహానీయుని చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ తన కలం, గళంతో గద్దర్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదారని తెలి పారు. సమాజంలో అసమానతలు, వివక్షలకు వ్యతిరేకంగా ఎలుగెత్తిన గొంతుక అని స్మరించుకున్నారు. మేడ్చల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమణారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల శ్రీనివా స్‌రెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, సత్యనారాయణ రాకేష్, దండు శ్రీకాంత్, మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్లు దేవరాజ్, కౌడే మహేష్, స్వామి యాదవ్, సాయి కుమార్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

# పాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగించాలి

**ఆమనగల్లు, జనవరి31, ప్రభాతవార్త:** బహుజనుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడిన మహావ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడని ఆయన అందరికి ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లులోని కాటమయ్యగుట్టపై గల కంఠమేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో ఆమనగల్లు గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యేలు చల్లా వంశీచంద్‌రెడ్డి, గుర్కా జైపాల్ యాదవ్, జాజాల శ్రీనివాస్, హుజూర్‌నగర్ సీఐ గజ్జె చరమం దరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతనర్సింహ్మా, టీపీసీసీ సభ్యుడు, గౌడ సం క్షేమ సంఘం రాష్ట్ర ప్రతినిధి ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ తోపాటుతో కలిసి ఎమ్మెల్యే విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం గౌడ సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షుడు చుక్కా అల్లాజీగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ పాపన్నగౌడ్ జీవిత చరిత్ర ఎంతో కీర్తించబడినదన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అందిం చిన సేవలను మాజీ ఎమ్మెల్యేలు గుర్కా జైపాల్‌యాదవ్, చల్లా వంశీచంద్‌రెడ్డిలు కొనియాడారు. కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం ప్రతిని ధులు గంగ రవిగౌడ్, నిరంజన్‌గౌడ్, పల్లె నారాయణగౌడ్, దూసకంటి యాదయ్యగౌడ్, గుండ్రాతి నరేష్‌గౌడ్, గజ్జె బాలకృష్ణగౌడ్, మాజీ గజ్జె యాదమ్మ, శంకర్‌గౌడ్, అల్లాజీగౌడ్, పల్లె వెంకటయ్యగౌడ్, పల్లె శ్రీనివా స్‌గౌడ్, గుండ్రాతికుమా ర్‌గౌడ్, తాళ్ళ ఉమాపతిగౌడ్, తాళ్ళ సందర్స్, సతీష్, చిన్న బాలకృష్ణ, చెదురువెల్లి సురేష్, సత్యం, గజ్జె కుమార్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్, చుక్క నిరంజన్‌గౌడ్, పల్లె శ్రీధర్‌గౌడ్, అరు కలి నిరంజన్, చుక్క సత్యం, బాల్‌నాగయ్య, చుక్క నరేందర్‌గౌడ్, చుక్క వెంకటయ్యగౌడ్, యాదయ్య ఉన్నారు

# స్నేహ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



స్నేహ చారిటబుల్ ట్రస్ట్ కేంద్రంలో పిల్లలతో మాట్లాడుతున్న బక్కి వెంకటయ్య

**మేడ్చల్, జనవరి 31, ప్రభాతవార్త :** అనాధలుగా ఉన్న పిల్లలను చేరదీసి వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ సేవా దృక్పదాన్ని చాటుతున్న స్నేహ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అనిర్వచనీయమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామ శివారులో స్నేహ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహుళ వైకల్య పిల్లల నివాసాన్ని కమిషన్ చైర్మన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ పిల్లలకు అందిస్తున్న సేవ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనాద వికాలాంగ పిల్లలను చేరదీసి మానవ సేవయే మాదవ సేవ అనె నినాదానికి నిదర్శనంగా ఈ ట్రస్ట్‌లో సేవలను అందించడం అమోఘమని అన్నారు. ట్రస్ట్ అందిస్తున్న సేవలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన సహయం అందించే విదంగా పాటుపడుతానని చెప్పారు. అదే విదంగా స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ చర్చించి కేంద్ర ప్రభుత్వం నుంచి పరికరాలను మంజూరి చేయించేందుకు కృషి చేస్తానన్నారు. కమిషన్ డైరెక్టర్లు లక్ష్మినారాయణ, శంకర్, రాంబాబు నాయక్, ఆడ్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్ శైలజ, డిటి సునీల్, చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ జోసఫ్, నిర్వహకులు పాల్గొన్నారు.

# గద్దర్ పేరు కాదు.. ఒక కెరటం

## శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 31, ప్రభాతవార్త:** గద్దర్ అనేది ఒక పేరు కాదు అది ఒక కెరటం, సమాజంలో జరుగుతున్న అన్యాయంపై పాట రూపంలో తిరగబడిన బల్లెం అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ అంబేద్కర్ చౌరాస్తాలో తెలంగాణ సాంస్కృతిక సారథి, బాష సాంస్కృతిక శాఖ అధ్వర్యంలో నిర్వహించిన ప్రజా యుద్ధ నౌకర్ గద్దర్ 77వ జయంతి కార్యాక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పి నారాయన్‌రెడ్డిలు గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ గద్దర్‌తో రాజకీయ నాయకులతో సిద్దాంతాల మీద విభేదాలు ఉండవచ్చు కాని బడుగు బలహీన వర్గాలకు న్యాయం కోసం గద్దర్ పోరాడిన బాట మాత్రం అందరికి ఆదర్శమని అన్నారు. దొరతనాన్ని ఎదురించి గజ్జె కట్టి పాటపా డిన తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా ఊరూరా తిరుగుతు ప్రజలను చైతన్యవంతం చేసిన అది సమాజాన్ని మెల్కొలిపే ఉద్యమమే అన్నారు. ప్రజాప్రభుత్వం వచ్చాక గద్దర్‌ను కళాకారుడిగా తెలంగాణ ఆస్థిగా గుర్తించిందని అన్నారు. సినిమా కళాకారులకు గద్దర్ అవార్డులను ప్రదానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఆర్‌డిఓ వాసుచంద్ర, మునిసిపల్ కమీషనర్ జాకీర్ ఆహ్మద్, డిపిఆర్ఓ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నవతరానికి ఉజ్వల భవిష్యత్తు

## ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి
## మొగిలిగిద్ద విద్యార్థులతో ముఖాముఖి
## రూ.16 కోట్లతో మొగిలిగిద్దకు వరాల జల్లు
## అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు హామీ
## సిసి రోడ్లు, గ్రంథాలయం, షాదీఖానా మంజూరు



మొగిలిగిద్దలో హెలీప్యాడ్ వద్ద సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 31 :** 150 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రభుత్వ పాఠశాలలో మొదటితరం మాజీ ముఖ్యమంత్రులు బూర్గుల రామకృష్ణారావు, మర్రి చెన్నారెడ్డిలది అయితే రెండవతరం ప్రొఫెసర్ హరగోపాల్, మాజీ గవర్నర్ సత్యనారాయణ, మాజీ మంత్రి శ్రీనివాసరావ్, మరెందరిదోనని, మూడవతరం నాదయితే భవిష్యత్తు తరం నవతరానిదని ఆ నవతరం నేటి విద్యార్థులని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం, ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో పౌరహక్కుల సంఘం నేతప్రొఫెసర్ హరగోపాల్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన వార్షికోత్సవ వేడుకకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో పాటు ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండ రాం, మహేందర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భం గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యార్థులలో ముఖాముఖి మాట్లాడుతూ తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు ఉందని భావించి ఆనాడు ఈ పాఠశాలలో చదువుకున్న ఎందరో మహానుభావులు మనకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ప్రభుత్వ పాఠశాల ఎందరినో గొప్ప మహానీయులుగా తీర్చిదిద్దిందని, మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల చరిత్ర అందరికీ ఆదర్శం కావాలన్నారు. భవిష్యత్తు తరాలకు తరగని సంపదగా ఈ పాఠశాల నిలవాలన్నారు. ఈ పాఠశాలలో చదివిన బూర్గుల రామకృష్ణారావు పాలమూరు జిల్లా నుండి మొదటి ముఖ్యమంత్రి అయ్యారని, ఆయన తర్వాత ఈ జిల్లా నుండి ముఖ్యమంత్రిగా అయ్యే అదృష్టం తనకు దక్కిందన్నారు. పాలమూరు ప్రతిష్ట, గౌరవం ఈ పాఠశాల అని అన్నారు. 150వ వార్షికోత్స వానికి తనను ఆహ్వానించగానే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఈ గ్రామ అభివృద్ధి స్థితిగతులను సమీక్షించడం జరిగిందని,ఎమ్మెల్యే శంకర్, ప్రొఫెసర్ హరగోపాల్, కలెక్టర్ నారాయణ రెడ్డి గ్రామస్థుల సహకారంతో అభివృద్ధి కోసం ప్రణాళిక ఏర్పాటు చేశారని, దానికి రూ.16 కోట్లను మంజూరు చేయబోతు న్నట్లు ప్రకటించారు.

### విద్యకు అధిక ప్రాధాన్యత

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందుకే విద్యాశాఖను ఏ మంత్రికి ఇవ్వకుండా తనవద్దే ఉంచుకున్నానని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గత పదేళ్ల రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏకోపాధ్యాయ పాఠశా లలను దృష్టిలో పెట్టుకొని నానాటికీ పల్లెలు, గూడాలు, తండాల్లో విద్య దుస్థితి చూసి వెంటనే డీఎస్సీ ద్వారా 11వేల టీచర్ పోస్టులను భర్తీ చేయడం జరగిందన్నారు. 20 ఏళ్లుగా బదిలీల కోసం ఎదురుచూస్తున్న 35 వేల మంది ఉపాధ్యాయు లకు వెంటనే స్థానచలనం కల్పించామన్నారు. విద్య పట్ల ప్రభుత్వం ఉక్కు సంకల్పంతో ఉందన్నారు. దేశ భవిష్యత్తుకు తరగతి గదులే ప్రాణమని భావించి, రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. పాఠశాలల్లో స్వీపర్ లాంటి చిన్న సమస్యలను కూడా పరిష్కరిస్తున్నామని, ముఖ్యం గా విద్యార్థినులు ఎంతో బాధ పడుతున్న అంశంగా భావించి మొట్టమొదట టాయిలెట్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. నిర్వీర్యమైన యూనివర్సిటీల్లో వైస్ ఛాన్స్‌లర్లను నియమించామని, ప్రొఫెసర్‌లకు 60 నుండి 65 సంవత్సరాల వరకు పదవీ విరమణ కాలాన్ని పెంచామన్నారు. ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండ రాం, మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి, బీష్వ కిష్టయ్య, సినీనటుడు, నిర్మాత బండ్ల గణేష్, మాజీ జడ్పీటీసీలు శ్యాంసుందర్ రెడ్డి, విశాల, వెంకట్‌రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, మాజీ ఎంపీపీలు ప్రియాంక గౌడ్, శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ సాదిక్, ఎం.డి.ఖాదర్‌గోరి, విశ్వం, బస్వం, చెన్నయ్య, రఘునాయక్, చెంది తిరుపతిరెడ్డి, కొమ్ము కృష్ణ, రాజు, జంగ నర్సింహ్మా యాదవ్, రాయికల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మొగిలిగిద్ద పాఠశాల విద్యార్థులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి

# విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
## ప్రొఫెసర్ హరగోపాల్ ఆధ్వర్యంలో వార్షికోత్సవం విజయవంతం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ రూరల్, జనవరి 31, ప్రభాత వార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం మొగిలిగిద్ద గ్రామంలో ప్రొఫెసర్ సారథ్యంలో ప్రభుత్వ పాఠశాల 150వ వార్షికోత్సవం వేడుకలను శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అదేవిధంగా ఎమ్మెల్సీ కోదండరాం, మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అడిషనల్ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్‌రెడ్డి, భీష్వకిష్ట య్య తదితర రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. పాఠశాలకు విచ్చేసిన సీఎంకు పాఠశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాఠశాల యొక్క ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రొఫెసర్ హరగోపాల్ సీఎం రేవంత్‌రెడ్డికి చూపించి పాఠశాల యొక్క ఘన చరిత్రను వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్థానిక ఉపాధ్యాయ బృందంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి దేవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి వందనాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.... ఉమ్మడి పాలమూరు జిల్లాలో అత్యంత చరిత్ర కలిగిన పాఠశాలగా మొగిలిగిద్ద పాఠశాల 150వ వార్షికోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ పాఠశాల రాష్ట్రంలోని ఇతర పాఠశాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అనంతరం ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ... నాణ్యమైన విద్యతోనే యువ భవిష్యత్ బాగుంటుందని అన్నారు. 150 ఏళ్ల చరిత్ర కలిగిన మొగి లిగిద్ద ఎందరో భవిష్యత్‌కు పునాది వేసిందని, హైదరాబాద్ స్టేట్ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావు, మరో ముఖ్యమంత్రి మర్రి చెన్నరెడ్డి, ఒర్సిసా గవర్నర్ సత్యనారాయణరెడ్డి, తదితర నాయకులను అందించిన పాఠశాల ఇది అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్సీ కొదండరాం మాట్లాడుతూ... 150 ఏళ్ల చరిత్ర కలిగిన పాఠశాల రాష్ట్రంలో ఇది ఒక్కటే ఉందనుకుంటున్నా అని, ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన ఘన చరిత్ర కలిగిన పాఠశాల 150వ వార్షికోత్స వానికి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మాజీ జడ్పీటీసీలు శ్యాంసుందర్‌రెడ్డి, విశాల శ్రవణ్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, మాజీ ఎంపీపీ ఖాజాఇద్రీస్, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, యువ నేతలు అందెమోహన్, కొప్పునూరు ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మండల స్థాయి నాయకులు పలువురు భారీగా తరలి వచ్చారు.



ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

# వార్షికోత్సవ సభ విజయవంతం

**షాద్‌నగర్ రూరల్, జనవరి 31, ప్రభాత వార్త :** మొగిలిగిద్ద పాఠశాల 150వ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సభ విజయవంతమైంది. సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కావడంతో షాద్‌నగర్ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రొఫెసర్ హరగోపాల్ సారథ్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామస్థులంత ఏకమై నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాకతో పాఠశాల విద్యార్థులు, అధ్యాపక బృందం, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. వందలాది మంది హాజరు కావడంతో పాఠశాల వారోత్సవాలు కన్నుల పండుగగా అనిపించిందని పలువురు నాయకులు తమ సంతోషాలను వ్యక్తం చేశారు. సామాన్య కార్యకర్తలను సహితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అప్యాయంగా పలకరించడంతో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఆనందోత్స వాల్లో మునిగితేలారు.



## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు తక్షణం పరిష్కరించి

# బాధితులకు న్యాయం చేయాలి

## అధికారులకు ఎస్సీ,ఎస్టి కమిషన్ చైర్మన్ ఆదేశాలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 31, ప్రభాతవార్త**

ఎస్సీ,ఎస్టీ వర్గాల సమస్యలను నిష్పక్షపాతంగ మానవీయ కోణంలో ఒత్తిడులకు తలొగ్గకుండ చట్టపరమైన న్యాయం అందించే దిశగా జిల్లా అధికాయ యంత్రాంగ కృషి చేయాలని ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య సూచించారు. శుక్రవారం సాయంత్రం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో జరిగిన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగ ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి వాటిని తక్షణమే పరిష్కరించి బాధితులకు వెంటనే న్యాయం చేయాలని సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పౌరహక్కుల రక్షణ చర్యలు అట్రాసిటీ నివారణ చర్యలు చట్టాలను ఖచ్చితంగ అమలు చేసేలా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటి వరకు ఉన్న కేసుల వివరాలు వాటి పురోగతిని చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఈ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏ మాత్రం పెండింగ్‌లో ఉంచరాదన్నారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఈ కేసుల విచారణ చర్యలను వేగవంతం చేసి సకాలంలో బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వెంకటయ్య అన్నారు. దీంతో పాటు అధికారులు ఎఫ్ఐఆర్ కేసులు నమోదు అయిన వెంటనే విచారణ దశలో ఉన్న బాధితులకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందించే విధంగ చర్యలు తీసుకోవాలని అన్నారు. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకరావాలని సభ్యులను చైర్మన్ వెంకటయ్య కోరారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను సంబంధిత అధికారులు పూర్తి నిబద్ధతతో తమ విధులు నిర్వర్తించాలని అధికారులకు సూచించారు. కేసులు పెట్టిన వారిపై రకరకాల ఒత్తిడులు వస్తుంటాయని దీనిని దృష్టిలో పెట్టుకుని వారికి పోలీసులు ఇతర శాఖలు అండగా నిలవాలని చైర్మన్ సూచించారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు లేకుండ చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయంలో కేసులు నమోదైన వెంటనే త్వరితగతిన దర్యాప్తు ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. ఈ మానిటరింగ్ కమిటీకి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ కమిషన్ అందించిన సూచనలను పాటిస్తూ సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీకి సంబంధించిన భూ సమస్యలను క్షుణ్ణంగ పరిశీలించి నివేధికలను 15 పనిదినాలలో అందజేయాలని ఆర్డీఓలను తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ఆ తరువాత ప్రజలు అందించిన వినతిపత్రాలను చైర్మన్ వారి నుంచి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి, మల్కాజ్‌గిరి డిసిపి పద్మజారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, సైబరాబాద్, రాచకొండ పలువురు ఎసిపిలు పోలీసు అధికారులు, కమిషన్ సభ్యులు, జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య,పాల్గొన్న కలెక్టర్ గౌతమ్, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి,డిసిపిలు, కమిషన్‌సభ్యులు, అదనపు కలెక్టర్

# నీటి ఎద్దడి నివారణపై చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 31, ప్రభాతవార్త:** రానున్న వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణపై చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సంబందిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ జిల్లాలో భూగర్భజలాలు గణనీయంగా తగ్గిపోతున్న నేపథ్యంలో వాటిని పునరుద్ధ రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక కార్యాచరణను రూపోందించా లని అన్నారు. మిషన్ భగిరథ ద్వారా తాగునీటి అవసరాన్ని తీర్చాలని అన్నారు. అత్యవసర పరిస్థితులలో నీటి సరఫరా కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మండలంలో ఎన్ని పైపులు ఉన్నాయి పని చేస్తున్నాయా ఎమైన సమస్యలు ఉన్నాయా పూర్తి వివరాలు అడిగి తెలుసుకోవాలని అన్నారు. మరమ్మత్తులు ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యాక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిఎంఅండ్‌హెచ్ఓ వెంకటరావణ, మిషన్ భగిరథ అధికారి చల్మారెడ్డి, యంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.



మాజీ మున్సిపల్ చైర్మెన్ యడ్మ సత్యంకు ఘన సన్మానం

**తలకొండపల్లి, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ భవన్‌లో మున్సిపల్ చైర్మెన్లుగా ఐదు సంవత్సరాల పదవి బాధ్యతలు నిర్వహించి వారి యొక్క పదవీ కాలం పూర్తయిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నికి చెందిన కల్వకుర్తి మున్సిపల్ చైర్మెన్ యడ్మ సత్యంను సన్మానించి మోమెంటోను అందజేస్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మరియు మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, జగదీశ్వర్‌రెడ్డి , ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**తలకొండపల్లి, జనవరి 31, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని దేవునిపడకల్ గ్రామానికి చెందిన అంబటి బాయమ్మ ఈరోజు ఉదయం మృతి చెందారు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గారు తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి సహాయము.. అందజేశారు. ఇట్టి విషయాన్ని తలకొండపల్లి తీళిళీ పార్టీ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్ స్థానిక బిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్న గారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి తక్షణమే 3000 రూపాయలు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే దేవునిపడకల్ వాలీబాల్ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లేష్ తనవంతుగా 3000 అందించారు, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు అంబటి రమేష్, నాయకులు, మాజీ ఎంపిటిసి కడమోని రవి, అంబటి లింగయ్య, అంబటి లక్ష్మయ్య, అంబటి వెంకటేష్,గుంటి గణేష్, కడమోని సత్తయ్య, మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



**తలకొండపల్లి, జనవరి 31, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో ఫిబ్రవరి 2 నుండి నిర్వహించే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి విచ్చేయాలని కోరుతూ శతాబ్ది టౌన్షిప్ ఎంపీ కాసూ శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ చైర్మన్ యాట గీతా నర్సింహా ముదిరాజ్, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిపి నిర్మలతో పాటు పలువురుని కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మ నరసింహ, బొల్ల యాదగిరి, ఆలయ కమిటీ సభ్యులు మకానికేశవులు, బర్కం పాపయ్య, బ్యాగారి రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో నెమలి మృతి

**కేశంపేట జనవరి 31 ప్రభాత వార్త** విద్యుదాఘాతంతో నెమలి మృతి చెందిన ఘటన శుక్రవారం కేశంపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కేశంపేట మండల కేంద్రంలోని చౌలపల్లి రోడ్డు లో ని వ్యవసాయ పొలంలో నెమలి మృతి చెంది ఉండటంతో గమనించిన స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు అధికారులు మృతి చెందిన నెమలిని గుంత తవ్వి పూడ్చిపెట్టారని స్థానికులు తెలిపారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలి : రాజు నాయక్

**కేశంపేట జనవరి 31 ప్రభాత వార్త** బంజారాల ఆరాధ్య దైవమైన మహావీర్ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజైన ఫిబ్రవరి 15వ తేదీన ప్రభుత్వం అధికారకంగా జయంతి ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించి, ఆరోజును ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని లంబాడి హక్కుల పోరాట సమితి కేశంపేట మండల అధ్యక్షుడు జర్పుల రాజు నాయక్ పిలుపునిస్తున్నారు. ఈ సందర్భంగా నియో జకవర్గం లోని బంజారా నాయకులు, బంజారా ప్రజలు, బంజారా మహిళలు పార్టీల కతీతంగా పాల్గొని నేడు శనివారం రోజున షాద్‌నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా నిర్వహించ నున్న నిరసన దీక్ష కార్యక్రమానికి గిరిజన సోదరులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తా

**రామచంద్రాపురం, జనవరి 31, ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెలలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కామరతి సమేత బీరప్పస్వామి ఆలయంలో నూతనంగా విగ్రహప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ రాములుగౌడ్, సర్పంచులసంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు సోమిరెడ్డి, మాజీ ఎంపిపి అధ్యక్షులు యదగిరియాదవ్, గూడెం మధుసూద న్‌రెడ్డి, దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆదర్శ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కొమరయ్య, శ్యామ్‌రావు, ఉమేష్, శ్రీనివాస్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## పల్టీ కొట్టిన కారు-ఇద్దరికి గాయాలు

**చౌటకూరు, జనవరి 31, ప్రభాతవార్త:**

మండలపరిధిలోని సరాప్‌పల్లి జాతీయరహదారిపై కారు బోల్తాపడ్డ సంఘ టనలో ఇరువురు గాయాలకుగురైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. నారాయణఖేడ్ పట్టణానికి చెందిన గణేష్ (25), మహానంద (23)లు టిజి 08 ఎఫ్ 2774 మారుతి రిట్జ్ కారులో హైద్రాబాద్‌కు వెళుతున్న క్రమంలో సరాఫ్‌పల్లివద్ద ప్రమాదం చోటుచేసుకుంది. క్షతగాత్రులను సంగారెడ్డి పట్టణం లోని ప్రయివేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

**పుల్‌కల్, జనవరి 31, ప్రభాతవార్త:**

ప్రజాయుద్ధనౌక గద్దర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, విభజించు-పాలించు అనేపదానికి కేంద్రమంత్రి మాటలు నిలుస్తున్నాయని, బండి సంజయ్ తనుచేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మండలపరిధిలోని బస్వాపూర్ మోడల్‌స్కూల్ చౌరస్తావద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధచేశారు. ఆర్ఎస్ఎస్, బిజెపి కుట్రలు దాగి ఉన్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. కార్య క్రమంలో పుల్‌కల్ దళితసంఘం నాయకులు మేతరి పోచయ్య, మధుసూదర్, రాజు, కరుణాకర్, రవికుమార్, గిరిప్రసాద్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించండి

## శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త**

రోడ్డు భద్రతా నియమాలు పాటించి, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కకుమార్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం వికారాబాద్ పటటణంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ఉపయోగంపై అవగాహన, బైక్ ర్యాలీలో స్పీకర్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అవగాహన సమావేశంలో సభాపతి మాట్లాడుతూ మంచి రోడ్డు సౌకర్యం ఉన్న ప్రాంతాలు వేగంగా అభివృద్ది చెందుతున్నాయన్నారు. ఆధునిక కాలంలో ప్రజల కొనుగోలు శక్తి పెరగడంతో ఇప్పుడు ప్రతి ఇంట్లో బైక్,కారులు ఉండడం సహజమని ఆయన అన్నారు. ప్రభుత్వాలు కూడా రోడ్లను బాగా విస్తరిస్తున్నాయని, సింగిల్ రోడ్డు డబుల రోడ్డుగా,డబుల్‌ను ఫోర్ లైన్‌గా, ఎక్స్ ప్రెస్ రోడ్లుగా విస్తరణ చేస్తున్నప్పటికి రోడ్డు ప్రమాదాదలు జరుగుతున్నాయని దీనికి కారణం వాహనం నడిపే వారి నిర్లక్ష్యమే ఆయన తెలిపారు. ముఖ్యంగా యువకులు ఫోన్ మాట్లాడుతూ వాట్సఫ్,ఫెస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్లు చూస్తు ఏకాగ్రత లేక యాక్సి డెంట్‌లకు గురవుతున్నారని అన్నారు. యాక్సిడెంట్ అంటే అది ఇక వ్యక్తికి సంభందించినది కాదు అది ఆ కుటుంబంపై ప్రభావం చూపుతుందని, పూడ్చలేని బాధ,కష్టం అని స్పీకర్ పేర్కొన్నారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్గించాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మనందరి బాధ్యత అని అప్పుడే ప్రమాదాలు జరుగకుండా నివారించవచ్చని ఆయన తెలిపారు. సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌తో పాటు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ నారాయణరెడ్డిలు అవగాహన సమావేశ అనంతరం స్వయంగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. రోడ్డు రవాణా అధికారి వెంకట్‌రెడ్డి,ఆర్టిఏ మెంబర్ జాఫర్,ఆర్డీఓ వాసుచంద్ర పాల్గొన్నారు.



వికారాబాద్‌లో బైక్ ర్యాలీలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,కలెక్టర్,ఎస్పీ తదితరులు

## మాజీ మంత్రులను కలిసిన ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 31, ప్రభాతవార్త:**

రాష్ట్ర మాజీమంత్రులు తన్నీరు హరీష్‌రావు, కల్వకుంట్ల తారక రామారావులను బిఆర్ఎస్ రాష్ట్రనేత వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి శుక్రవారం హైద్రాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కుమార్తె వివాహపత్రికలను మాజీమంత్రులకు అందచేసి వివాహ వేడుకలకు హాజరై వధువరులను ఆశీర్వదించాలని వినతిచేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, తెల్లాపూర్ మాజీసర్పంచ్ సోమిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటిసి సభ్యులు బాల్‌రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ రాములుగౌడ్, మాజీ కౌన్సిలర్‌లు, నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## చర్చి ప్రారంభోత్సవంలో మాజీ చైర్మన్

**జహీరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:**

మండలపరిధిలోని ఇప్పేపల్లిలో నూతనంగా నిర్మించిన చర్చిని శుక్రవారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ వై.నరోత్తం పాల్గొన్నారు. ఈసందర్భంగా చర్చిలో ప్రత్యేకప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో డిఎస్ సుకుమార్, సి.క్రాష్, పాస్టర్ డి.అరుణ్‌కుమార్, సెక్రటరీ రవి కుమార్, మోజెస్, మాజీసర్పంచ్ స్వామిదాస్, నర్సింలు, మల్‌శెట్టి,రామ్‌శెట్టి, దావీదు, ఏసన్న, సంఘపెద్దలు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

**గజ్వేల్, జనవరి 31, ప్రభాతవార్త:**

గజ్వేల్‌పట్టణంలోని పాండవుల చెరువు వద్దగల మడేలయ్యగుడి ముందున్న బైపాస్ రోడ్డులో శుక్రవారం రజకసంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించారు. ఈకార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ వైస్‌చైర్మన్ జకియొద్దీన్, మాజీ కౌన్సిలర్లు శ్రీధర్, చందు, నర్సింగరావు, గజ్వేల్ నియోజకవర్గ రజకసంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్, నియోజకవర్గ నాయకులు నర్సింలు, సురేష్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేసి భూమిపూజచేశారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన రజకసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాంగారి శ్రీధర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మవిగ్రహ ఏర్పాటుకు సహకరిస్తున్న అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రజకసంఘం నాయకులు రాంగారి శివరాజయ్య, మల్లేశం, ఎర్రవాడ బాలకృష్ణ, నాగరాజు, వెంకటేష్, శంభుగారి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కంది ఐఐటిలో యోగా ధ్యానాలపై శిక్షణ

**కంది, జనవరి 31, ప్రభాతవార్త:**

కంది ఐఐటిలో గురువారం యోగా ధ్యానాదులపై రాందేవ్‌బాబా శిష్యులు స్వామిపరమార్థదేవ్ ఆధ్వ ర్యంలో శిక్షణాతరగతులు నిర్వహించారు. విద్యార్థులు, సిబ్బంది శిక్షణాతరగతులను ఆసక్తిగా తిలకించారు. ఈసందర్భంగా పరమార్థదేవ్ మాట్లా డుతూ ఆధునిక సమాజంలో సంపాదన కొందరి వద్దే ఉన్నా అనారోగ్యం మాత్రం ప్రతి ఒక్కరి వద్ద ఉందని గుర్తుచేశారు. ఒత్తిడికి గురై విశ్రాంతి లేకుండా సంపాదనే లక్ష్యంగా పెట్టుకుని రాత్రి పగలు తేడాలేకుండా పనులు చేస్తుండటంతోనే ప్రశాంతత కరువై అశాంతితో జీవితాలు గడుపు తుండటంతో రోగాలబారిన పడుతున్నామని పేర్కొ న్నారు. మందుల వాడకంతో మరిన్ని రోగాల బారిన పడుతున్నామన్నారు. యోగసాధన ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా, ఖర్చులు లేకుండా మన అనుకూల సమయాల్లో అనుకూల స్థలంలో హాయిగా యోగాసనాలు, ప్రాణాయామ సాధన చేసుకోవచ్చని, ఫలితంగా ఆరోగ్యంగా జీవించగలుగుతామన్నారు. ప్రజలకు యోగాసనా లపై శిక్షణ ఇస్తూ ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా తమవంతు కృషిచేస్తున్నామన్నారు. శిక్షణ కార్య క్రమంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభా కర్ పాల్గొని శిక్షణ అందుకున్నారు. కార్యక్రమంలో భారత్ స్వామి రాష్ట్ర అధ్యక్షులు జి.శ్రీధరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నందనం కృపాకర్, ఉపా ధ్యక్షులు శివకుమార్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నవాజ్‌రెడ్డి, ప్రొఫెసర్‌లు బిఎస్ మూర్తి, పాల్, డాక్టర్ హిమాంశు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి ఘనంగా వీడ్కోలు

**చౌటకూరు, జనవరి 31, ప్రభాతవార్త:**

35సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన మండలపరిధిలోని బొమ్మరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు బి.స్వర్ణలతను గురువారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. స్వర్ణలత తన విధినిర్వహణలో అందించిన సేవలను ఈసందర్భంగా ఉపాధ్యాయులు గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో మండ ల విద్యాధికారి బాలయ్య, చౌటకూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఉపాధ్యాయసంఘం నాయకులు సుభాష్‌బాబు, లక్ష్మీనారా యణ, శ్రీకాంత్‌గౌడ్, గోపికృష్ణ, దేవేందర్, కిషన్, శ్రీధర్‌రావు, పుల్‌కల్ మండల బాధ్యులు శిరీష, రాజేశ్వరి, ఇస్మాయిల్, సిఆర్‌పిలు ఆంజనే యులు, వినయ్‌కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తండాల్లో జోరుగా పాతపంటల జాతర

**జహీరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:**

మండలపరిధిలోని జంలై తండా, శేఖాపూర్ తండాలకు చేరుకున్న పాత పంటల జాతరను గిరిజన మహిళారైతులు లంబాడీనృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. డిడిఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 25వ పాతపంటల జాతరకు ఘనంగా స్వాగతం పలికారు. ఆయా తండా లకు పాతపంటల విత్తనాలతో అందంగా అలంకరించిన ఎడ్లబండ్లు చేరుకో గానే గిరిజనుల తమ సంప్రదాయ నృత్యాలుచేస్తూ జాతరబండ్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వాగతం పలికారు. తండాల్లోని వీధులలో పాత పంటల జాతర ఎడ్లబండ్లను ఊరేగించారు. కార్యక్రమంలో డిడిఎస్ బాధ్యులు వినయ్‌కుమార్, పంటల యాజమాన్య శాస్త్రవేత్త రమేష్, ఎస్ నర్సింలు, శ్రీలయ, చాంధిబాయి, చుక్కమ్మ, జాతర కో-ఆర్డినేటర్లు వినయ్‌కుమార్, మంజుల, సిబ్బంది చుక్కమ్మ, విజయలక్ష్మి, జనరల్ నర్సమ్మ, అల్గోల్ నర్సమ్మ, హుమ్నాపూర్ లక్ష్మమ్మ, చిన్న నర్సమ్మ, ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతికి సెలవు ప్రకటించాలి

### -మాజీ మంత్రిని కోరిన గిరిజన నాయకులు

**పాపన్నపేట, జనవరి 31, ప్రభాతవార్త:**

సంత్ సవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని కోరుతూ మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావును శుక్రవారం హైద్రాబాద్‌లోని కోకాపేట్ నివాసంలో గిరిజన నాయకులు కలుసుకుని వినతి చేశారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా బంజార సంఘం అధ్యక్షులు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పూల్సింగ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, మోహన్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. సంత్ మహారాజ్ జయంతిని రోజులు సెలవు ప్రకటించేలా తమవంతు కృషిచేస్తామని మాజీమంత్రి హామీ ఇచ్చి నట్లు నాయకులు పేర్కొన్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆత్మార్పణ పూజలు

**సంగారెడ్డి టౌన్, జనవరి 31, ప్రభాతవార్త:**

జిల్లాకేంద్రమైన సంగారెడ్డిపట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆత్మార్పణ పూజాకార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. దేవా లయకమిటీ చైర్మన్ తోపాజి అనంతకిషన్ ఆధ్వర్యంలో హోమాలు, పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారిని అందం గా అలంకరించిన పల్లకిలో ప్రతిష్ఠించుకుని పల్లకి సేవాకార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మేడం రాధాకిషన్, కోశాధి కారి జూలకంటి మల్లేశం, కార్యదర్శి కొంపల్లి విద్యాసాగర్, ఆర్యవైశ్య సంఘం పట్టణకార్యదర్శి నామ భాస్కర్, కోశాధికారి ఆమేటి భాస్కర్, సభ్యులు ఆమేటి ప్రభులింగం, గుండ్లపల్లి నరేష్‌కుమార్, బండారు యాదగిరి, యువజనసంఘం అధ్యక్షులు తోపాజి హరీష్, మహిళా నాయకులు తోపాజి తేజావతి, తేజవాటైజ్ మాలతి పాల్గొన్నారు.

## ప్రీమియర్ లీగ్ విజేత గోపాల్ టీం

**చిన్నశంకరంపేట, జనవరి 31, ప్రభాతవార్త:**

మండలపరిధి ఖాజాపూర్‌తండాలో నిర్వహిస్తున్న మండలస్థాయి క్రికెట్ పోటీలలో గోపాల్ జట్టు విజయంసాధించింది. వారంరోజులుగా జరుగు తున్న ఈటోర్నిలో గోపాల్ జట్టు, విఠల్ జట్లు ఫైనల్‌లో పోటీపడ్డాయి. ఫైనల్‌లో విఠల్ టీంపై గోపాల్ టీం విజయం సాధించింది. విజేతగా నిలిచిన గోపాల్ జట్టుకు రూ.20వేలు, రన్నరప్‌గానిలిచిన విఠల్ జట్టుకు రూ.10వేలు నగదుపురస్కారాన్ని నిర్వాహకులు ప్రశాంత్, సుభాష్ దాసు, నరేష్‌లు అందించారు. కార్యక్రమంలో నాయకులు లాల్యా నాయక్, రామకిష్టయ్య, శివనాయక్, నరేష్, తారాచంద్, మోతిలాల్, రమేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**చిన్నశంకరంపేట, జనవరి 31, ప్రభాతవార్త:**

ఫిబ్రవరి 27న నిర్వహించే శాసనమండలి ఎన్నికల పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ మన్నన్ శుక్రవారం పరిశీలించారు. చిన్నశంకరంపేటపట్టణం లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పలుసూచనలు చేశారు. పట్ట భద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఆయనవెంట ప్రధానోపాధ్యాయులు దీప్లానాయక్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించిన ఎంపిడిఓ

**చౌటకూరు, జనవరి 31, ప్రభాతవార్త:**

మండలకేంద్రమైన చౌటకూరులోని అంగన్‌వాడి కేంద్రాన్ని ఎంపిడిఓ బి.రామలింగం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. కేంద్రంలో పిల్లల కు అందిస్తున్న పోషకాహారం వివరాలను ఎంపిడికేంద్రం బాధ్యులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో 16మంది చిన్నారులు ఉన్నట్లు నిర్వాహకులు ఎంపిడిఓకు వివరించారు. కేంద్రానికి అడ్మిషన్ పొందిన వారు నిత్యం విధిగా వచ్చేలాచూడాలని ఎంపిడిఓ ఆదేశించారు.

## ప్రత్యేకాధికారుల చేతుల్లో తెలంగాణ రాష్ట్రం

### -వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, జనవరి 31, ప్రభాతవార్త:**

తెలంగాణరాష్ట్రంలో సర్పంచులు, ఎంపిటిసిలు, మున్సిపల్ చైర్మన్లు, జెడ్‌పిటిసిలు, జెడ్‌పి చైర్మన్లు లేక గ్రామాలలో ప్రత్యేకాధికారుల పాలన రాజ్యమేలుతుందని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం గజ్వేల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారం లోకి వచ్చిన సంవత్సరకాలంలో ప్రతి గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌లు, 136మున్సిపాలిటీలు ప్రత్యేకాధికారుల చేతుల్లోకి వెళ్లాయ న్నారు. రాష్ట్రంలో పరోక్షంగా ప్రెసిడెంట్ రూల్ నడుస్తుందన్నారు. గతంలో ఇచ్చిన కెసిఆర్ పథకాలను, అభివృద్ధిని నిర్వీర్యం చేసేవిధంగా కాంగ్రెస్ నిరంకుశ ధోరణి ఉందని అన్నారు. కాంగ్రెస్ అసమర్థ ఏడాది పాలనకు ప్రజలు చీకొడుతున్నారని, ఎన్నికలు పెట్టుకుంటే కాంగ్రెస్‌పార్టీ నామరూపాలు లేకుండా పోతుందని, ఓడిపోతారనే భయంతో రేవంత్‌రెడ్డి స్థానికసంస్థల ఎన్నికలు పెట్టకుండా పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు.

## ఆడపిల్లల అభ్యున్నతికి పాటుపడాలి

**నర్సాపూర్ రూరల్, జనవరి 31, ప్రభాతవార్త:**

సమాజంలో ఆడపిల్లల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు పాటుపడాలని డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ సంతోషి అన్నారు. శుక్రవారం మండలపరిధి చిప్పాలతుర్తి కెజిబివి స్కూల్‌నందు మెదక్‌జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మిషన్‌శక్తి మహిళాసాధి కారిత కేంద్రంవారు బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ సంతోషి మాట్లాడుతూ ఆడపిల్ల లను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం అనే విషయం గురించి వివరించారు. గ్రామాలవారీగా ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలు జరిగితే 1098కు సంప్రతించాలని, ఏదైనా సంఘటనలు జరిగిన ప్పుడు, ఆపదలు ఎదురైనప్పుడు ధైర్యంగా ఉండి సెల్ఫ్‌ప్రొటెక్షన్ గాని, తల్లిదండ్రులను కానీ టీచర్లకు గాని సంప్రతించాలని తెలిపారు. ఐసిపిఎస్ సోషల్ వర్కర్ సరిత మాట్లాడుతూ బాల్యవివాహాలు, చైల్డ్ అబ్యూస్ గురించి వివరించడం జరిగింది. భరోసా సెంటర్ సౌందర్య మాట్లాడుతూ పోక్సో యాక్టు గురించి వివరించారు. కెజిబివి ప్రిన్సిపాల్ మాట్లా డుతూ స్మార్ట్ ఫోన్లు వాడొద్దని, ఇన్‌స్టాగ్రామ్ గాని ఫేసుబుక్ గాని వాడొద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో టీం శ్రీలత, సౌందర్య, కెజిబివి టీచర్లు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## బాడీ బిల్డింగ్ పోటీల్లో బిక్షపతి ప్రతిభ

### అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ జనవరి 31. ప్రభాతవార్త** ఇటీవల నగరంలో జరిగిన బాడీ బిల్డింగ్ పోటీలలో శంషాబాద్ మండలం కాచారం గ్రామానికి చెందిన మైలారం బిక్షపతి మెరుగైన ప్రతిభను చాటి నాలుగవ స్థానంలో నిలిచారు. ఏ జి క్లాసిక్ బిగ్గెస్ట్ ఫిట్నెస్ ఎక్స్పో 2025 ఇటీవల నిర్వహించారు. ఈ పోటీలలో కాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మైలారం బిక్షపతి పాల్గొని తన ప్రతిభను కనబరిచారు. పోటీలలో నాలుగవ స్థానం దక్కించుకున్న ఆయనకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభినందించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడిగంటి చంద్ర రెడ్డి. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్. మాజీ ఎంపీటీసీ సభ్యులు చందన వెల్లి శ్రీనివాస్. ఆ పార్టీ నాయకులు గుండాల విశ్వనాథ్. నీరటి అశోక్. పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్ తదితరులు బిక్షపతిని అభినందించారు. నాలుగు పదుల వయస్సు లోనూ ఫిట్నెస్ పోటీల్లో పాల్గొనడం ఎంతో సంతోషించదగిన విషయమని పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కొడంగల్ రూరల్,జనవరి 31. ప్రభాతవార్త** కొడంగల్‌లో 33 కెవి లైన్ షిఫ్టింగ్ కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది. కొడంగల్ మండలం అరిధిలోని పెదానందిగామ టేకులకోడ్ మరియు రావుల పల్లి సబ్ స్టేషన్లలో 11 గంటల నుండి సాయంత్రం 4:00 గంటలకు వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ అధికారులు తెలిపారు.

## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తాం

### స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 31, ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కచ్చితంగా అమలు చేస్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నా రు. వికారాబాద్ మండలంలో శుక్రవారం రూ. 8 కోట్ల 43 లక్షల వ్యయంతో కూడిన వివిధ అభివృద్ధి కార్యాక్రమాలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ప్రసా ద్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తు ప్రజ లకు సేవా చేస్తానని అన్నారు. రాజకీయాలకతీతంగా అర్హులైన వారందరికి సం క్షేమ పథకాల వర్తింపు చేస్తానని అన్నారు. పీరంపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన స్పీకర్ చేతుల మీదుగా తమ్మలి సత్యనారాయణ ఫ్యూరిపై వాటర్ పిల్టర్‌ను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్‌శాఖ ఏఈ ఉమేష్, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, యంపిడిఓ వినయ్‌కుమార్, ప్రత్యేక అధికారులు ప్రసన్నలక్ష్మి, కల్పన, పంచాయతీ కార్యాదర్శులు రుక్మిణి, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి శంకుస్థానలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, జనవరి 31, ప్రభాతవార్త:**

హైద్రాబాద్ పట్టణంలోని గోషామహల్ నియోజకవర్గంలో శుక్రవారం 2 ఎకరాల్లో ఉస్మానియా ఆసుపత్రి భవనాల నిర్మాణాల కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్, మంత్రులు, శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి తన అనుచరులతో కలిసి పాల్గొన్నారు.

## వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం మీనమేషాలు..

**టేక్మాల్, జనవరి 31, ప్రభాతవార్త:**

ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణమాదిగ ఈనెల 7వ తేదీన చేపట్టనున్న వేల గొంతులు, లక్ష డప్పుల్ల కార్యక్రమానికి మద్దతుగా శుక్రవారం మండల కేంద్రమైన టేక్మాల్లో భారీర్యాలీ నిర్వహించారు. టేక్మాల్ చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి మండల కార్యాలయం ఆవరణలో ఉన్న అంబేద్కర్, బాబూజగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలువేసి టేక్మాల్‌గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్మార్పిఎస్ నాయకులు మురళి, జిల్లా అధ్యక్షులు యాదగిరి, ఎల్లయ్య, బొచ్చిలి సుధాకర్ సాయిలు, నాగరాజు, లక్ష్మణ్, అబ్రహ్మం, శ్రీనివాస్, శివ కుమార్, రమేష్‌లు తదితరులు ఉన్నారు.

## బండి కిందపడి వ్యక్తి మృతి

**మనూర్, జనవరి 31, ప్రభాతవార్త:**

ప్రమాదవశాత్తు చెరుకుబండి కిందపడి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మనూర్ ఎస్ఐ శంకరయ్య కథనం ప్రకారం.. మండలంలోని మధిరతండాకు చెందిన చౌహాన్‌చావన్ (50) కుటుంబసభ్యులతో కలిసి మండలపరిధిలోని బాదల్‌గావ్ గ్రామానికి చెందిన వ్యక్తి చెరుకును నరికేందుకు వచ్చాడన్నారు. గురువారం సాయంత్రం ఎద్దులబండిలో చెరుకును నింపుతుండగా ప్రమాదవశాత్తు బండి కిందపడటంతో బండి చావన్‌పై నుంచి వెళ్లి చావన్ మృతి చెందాడన్నారు. మృతునిభార్య జానబాయి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE; RANGAREDDY AT: L.B NAGAR**

O.S. No. 1124 of 2018

Between:
D. Venkateshwar Reddy ...Plaintiff
AND
Ameena Begum & Others. ...Defendant

To,
1. Smt. Ameena Begum W/o Late Mohd Fakruddin R/o H, No.8-112, Narsingh Village, Rajendranagar Mandal,Ranga Reddy District
2. Smt. Rasheeda Degum, D/o Late Mohd Raheem Uddin, W/o Mohd Shafiauddin, R/o. 14-1-127/1, Padmavathu Nagar, Allapur, Borabanda, Bala Nagar, Ranga Reddy District
3. Smt. Ashrafunnisa, D/o Late Ameenuddin, R/o: 1-76, Narsinghi Village, Gandipet Mandal, Ranga Reddy District
4. Sri. L. Chandra Shekar Reddy S/o L.Eshwara Reddy, R/o: H.No.3-1-18 A,Yashoda Nagar, Tandur, Ranga Reddy District

......Defendant No.1, 12, 88 & 108

**PUBLIC NOTICE**

Please to take notice in the above captioned matter i.e., O.S No.1124 of 2018. My client has filed a petition under Order 26 Rule 1 R/w Section 151 C.P.C, seeking Suit for Partition and Separate possession against you and you arrayed as Defendants in the above said suit.

Please take notice that the said case is posted to **12.02.2025** for your appearance and hearing and you hereby directed to appear either in person or through advocate along with related documents, if any, at 10:30 am, before the ***Hon'ble III Additional District Judge, Ranga Reddy: At L.B Nagar.*** Failing which you may be set ex-parte and the matter will be decided in your absence and same is binding on you.

**(By order of the Hon'ble III Additional District Judge, Ranga Reddy : At L.B Nagar.)**

**R. ANURAG**
**SINDE MOHAN, Advocate**
H. No. 5-8-342, Flat No. 402, Govindu Marvel, Vamsiram Homes, Chirag, Ali Lane, Abids, Hyderabad-500001
**# 9849953939**

**THE SPECIAL TRIBUNAL UNDER A.P. LAND GRABBING (PROHIBITION) ACT, 1982: R.R. DISTRICT, AT L.B. NAGAR**
**L.G.O.P. NO. 55 OF 2014**

Between:
**V. Sudershan Reddy & 4 others ...Applicants**
And
**Sri Laxmi Nagar Co-Operative Housing Society Ltd. & 15 others ...Respondents**

To
1. **C. Dinesh Babu** S/o Venkat Ratnam, Aged about 76 years, Occ: Govt. Employee, R/o H.No. 38,Kamala Nagar, R.R. District.
2. **Sri Masetti Umesh Kumar,** S/o. Shri Narsaiah, R/o. H.No. 46, EWSH, Santhosh Nagar, Hyderabad-500659.
3. **Sri N.Narender,** S/o. late Shri Babaiah, R/o. H.No. 3-20, Lingoji Guda, Saroornagar, Hyderabad-500035
4. **Sri S. RangaRajan** S/o Shri Sudershanam, R/o H.No. 305, Paramount Appartments, Malakpet, Hyderabad-500036
5. **Sri Alegala Yadgiri,** S/o. A. Chandraiah Rep. By his Agreement of sale cum GPA Holder Sri Muthyala Krishna Reddy, S/o. Late Linga Reddy, R/o. Plot No. 45, Durga Nagar Colony, Karmanghat Village, Saroornagar Mandal, R.R. District - 500079.
6. **Sri Krishna** S/o late.K.Venkatesham, R/o H.No.17-2-1072/1, Rein Bazar, Yakathpura post, Hyderabad.500023.
7. **Smt. P.Rajyalaxmi,** W/o. P.Mohan Rao, R/o. Plot No. 67-A, Laxmi Nagar Colony, Hyderabad

As per the directions of the Hon'ble court, please take notice that applicants filed **LGOP No.55 of 2014,** pending on the file of the Hon'ble III Additional District Judge, R.R.District, at: L.B.Nagar against you and others to declare the Respondents as the land grabbers and the said case is posted to **12-02-2025** for your appearance and you are here by directed to appear in person or through an advocate on **12-02-2025 at 10.30 a.m.** before the above mentioned court, otherwise the matter will be decided on merits.

//By Order of the Court//
**M. INDRASENA REDDY**
**Advocate**
11-14-311, Sirinagar Colony, L.B. Nagar, R.R. District, **(M): 9440597411**

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE; RANGAREDDY AT: L.B NAGAR**

I.A No. 902 of 2018
IN
O.S. No. 1124 of 2018

Between:
**D. Venkateshwar Reddy** ...Petitioner/Plaintiff
AND
**Ameena Begum & Others.** ...Respondent/Defendant

To,
1. **Smt. Ameena Begum W/o Late Mohd Fakruddin,** R/o H, No.8-112, Narsingh Village, Rajendranagar Mandal, Ranga Reddy District.
2. **Smt. Rasheeda Degum, D/o Late Mohd Raheem Uddin,** W/o Mohd Shafiauddin, R/o. 14-1-127/1, Padmavathu Nagar, Allapur, Borabanda, Bala Nagar,Ranga Reddy District.
3. **Smt. Ashrafunnisa D/o Late Ameenuddin** R/o: 1-76, Narsinghi Village, Gandipet Mandal, Ranga Reddy District.
4. **Sri. L. Chandra Shekar Reddy S/o L.Eshwara Reddy,** R/o: H.No.3-1-18 A, Yashoda Nagar, Tandur, RangaReddy District.

.....Respondent /Defendant No.1, 12, 88 & 108

**PUBLIC NOTICE**

Please to take notice in the above captioned matter i.e., O.S No.1124 of 2018. My client has filed a petition under Order 26 Rule 1 R/w Section 151 C.P.C, seeking Suit for Partition and Separate possession against you arrayed a Respondents in the above said IA in suit.

Please take notice that the said case is posted to **12.02.2025** for your appearance and hearing and you hereby directed to appear either in person or through advocate along with related documents, if any, at 10:30 am, before the ***Hon'ble III Additional District Judge, Ranga Reddy: At L.B Nagar.*** Failing which you may be set ex-parte and the matter will be decided in your absence and same is binding on you.

**(By order of the Hon'ble III Additional District Judge, Ranga Reddy: At L.B Nagar.)**

**R. ANURAG**
**SINDE MOHAN, Advocate**
H. No. 5-8-342, Flat No. 402, Govindu Marvel, Vamsiram Homes, Chirag, Ali Lane, Abids, Hyderabad-500001
**# 9849953939**

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



షాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మండలంలోని అన్ని గ్రామాల లబ్ధిదారులకు కచ్చితంగా అందజేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. షాబాద్ మండల పరిషత్ ఆవరణలో గురువారం కళ్యాణ లక్ష్మి ్ర, షాదీ ముబారక్ చెక్కులను అందజేసి మాట్లాడారు. మండలంలోని 34 మందికి కల్యాణలక్ష్మీ ్ర, షాదీ ముబారక్, ఏడుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంజూరయ్యాయన్నారు. ప్రభుత్వం ఇచ్చినహామీలను నెరవేస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హుల జాబితాలో పేరు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మరో మారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి ఖచ్చితంగా సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్..

## ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు



సన్మానం చేస్తున్న ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట్, జనవరి31, ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి అధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌదర్‌పల్లిలో గణితం పాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఉపేందర్‌రెడ్డి పదవీ విరమణకార్యక్రమంను ఉపాధ్యాయబృందం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఉద్యోగికి తమ వృత్తిలో పదవీ విరమణ అనేది తప్పదు అన్నారు. పాఠశాలకు అయన అందించిన సేవలను విద్యార్థులు, ఉపాధ్యాయులు గుర్తుచేసుకుంటూ శాలువ, పూలదండలతో సన్మాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్‌ఎం, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయబృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించాలని ఈజిఎస్ ఉద్యోగుల వినతి



సినీయర్ అసిస్‌స్టెంట్ అజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

నవాబుపేట జనవరి 31, ప్రభాతవార్త : గత మూడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులకు గురవుతున్నామని ఈజీఎస్ ఉద్యోగులు శుక్రవారం ఎంపీడివోకు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వర్థించామని వారు పేర్కొన్నారు. అదనంగా అప్పగించిన నాలుగు పథకాలలో ఒకటైన ఆత్మీయబరోసా పథకం అమలు కోసం సెలవుదినాలను కూడా లెక్కచేయకుండా పనిచేశామని వారు తెలిపారు. కుటుంబ అవసరాలకు డబ్బులు లేక అవస్థలు పడుతున్నామని అన్నారు. జేబు ఖర్చులకు, నిర్దేశించిన చిట్టీల వాయిదాల చెల్లింపులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వేతనాల కోసం నిధులను విడుదల చేసి బకాయిలను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపివో లక్ష్మీ, ఈసి జ్యోతి, టీఏలు తదుతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారినా మారని రోడ్ల తీరు

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె, రామస్వామి**



మొయినాబాద్, జనవరి 31, ప్రభాతవార్త : ప్రభుత్వాలు మారిన మొయినాబాద్ మండలంలో మారదని రోడ్ల తీరు అధికారులు మారిన ప్రజల అవసరాలను మాత్రం పట్టించుకొనే నాదుడు లేదని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె. రామస్వామి అన్నారు, మొయినాబాద్ మండలంలోని పెద్దమంగళారం నుండి చందానగర్ రోడ్డు గొతులు ఏర్పడి ప్రయాణికులు పడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే రోడ్డును బాగుచేయాలని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ మొయినాబాద్ మండల కె. శ్రీనివాస్ అద్యక్షతన శుక్రవారం గొతులు ఏర్పడిన రోడ్డు పైన నిరసన తెలియజేశారు, మండలంలోని రెడ్డిపల్లి, నుండి మొయినాబాద్ కు నిత్యం ప్రజలు, రైతులు, పాల వ్యాపారులు, పాఠశాలకు వెళ్లే బస్సులకు, నిత్యం మండల కేంద్రానికి ప్రయాణించే గ్రామస్థులకు రోడ్డు బాగలేక నరకయాతన చుస్తున్నారని, అధికారులు మోద్దునిద్రలో ఉండి ప్రజా అవసరాలను మరిచిపోయారన్నారు, ఈ రోడ్లను చూస్తే అవి దారులు కాదని అవి యమపూరికి దారులని, ఈ దారులపై, అధికారంలోఉన్న, మంత్రులు ప్రయాణిస్తారాఅంటు ప్రశ్నించారు, మంత్రులు, ప్రయాణించే రోడ్లు ఆగమేగాల మీద మరమ్మత్తులు చేస్తారని, ఈ రాష్ట్రానికి పన్నుకట్టి రాష్ట్రాన్ని నడిపిస్తున్న ప్రజలకు గోతులు, గుంతలతో ఉన్న రోడ్లా, ? అంటు ప్రశ్నించారు, గతంలో బిఆర్ఎస్ రోడ్లు వేయలేదంటు కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పజెపితే నెల రోజుల్లో మొత్తం రోడ్లకు మరమ్మతులు చేస్తామని, రోడ్డు భవనాలశాఖమంత్రులు కొమట్‌రెడ్డి, మండలంలోని హిమాయత్‌నగర్‌లో అధునాతన యంత్రాన్ని ప్రారంభించారు, కాని అది కనీసం ఆగ్రామ పోలిమేర కూడ దాటి మరమ్మతులు చేయలేదని గుర్తుచేశారు, మంత్రులు వచ్చి చెప్పినా ప్రజల కష్టాలు తీరడంలేదంటే ఇది అధికారుల నిర్లక్ష్యమా ప్రభుత్వ లోపమా అంటు ప్రశ్నించారు, తక్షణమే రోడ్డు పనులను ప్రారంబించాలని డిమాండ్ చేశారు, లేదంటే సిపిఐ పార్టీ తరుపున ఉద్యమ కార్యాచరణ రుపోందిస్తామన్నారు, ఈ కార్యాక్రమంలో పెద్దమంగళారం సిపిఐ గ్రామ కార్యదర్శి వడ్ల రాములు, ఎల్లని పాండు గౌడ్, తూర్పాటి కృష్ణయ్య, హరి, జంగయ్య, ఉప్పరి రమేష్, శంషాబాద్ అనురాధ, శ్రీనివాస్ వడ్డే, దర్శన్ తధితరులు పాల్గొన్నారు.

# రూ.500 నోట్ల నకిలీ కరెన్సీ కలకలం

**మహిళకు రూ. 30వేల నకిలీ నోట్లను అందించిన సిఎస్సి సెంటర్ నిర్వాహకుడు**



పోలీసులు నకిలి నోట్లు చూపిస్తున్న బాధిత మహిళ

పరిగి జనవరి 31 ప్రభాతవార్త: బ్యాంకులకు సెలవులున్న 24 గంటలు ఆన్ లైన్ ద్వారా నగదు లావాదేవీలు అందిస్తామని దుకాణాలు పెట్టుకొని, అమాయక ప్రజలను మోసం చేస్తూ కమీషన్లు పొందడమే కాకుండా నకిలీ నోట్ల దందా వికారాబాద్ జిల్లా, పరిగి పట్టణంలో బయటపడింది. శుక్రవారం పరిగి పట్టణంలోని సిఎస్సి మనీ ట్రాన్స్ లేషన్ ఆన్లైన్ సర్వీస్ ముందు ఓ మహిళా రైతుఆందోళన చేపట్టడంతో అసలువిషయం బహిర్గతం అయింది. వివరాల్లోకి వెళితే గత బుధవారం సుగుణమ్మ అనే మహిళకు పంట రుణం రావడంతో, బ్యాంక్ సమయం ముగియడంతో మనీ ఆన్లైన్ సర్వీస్ ని ఆశ్రయించండని ఓనిర్వాహకుడు బాధితురాలుకు సుగుణమ్మకు తెలిపాడు. ఎప్పుడైనా డబ్బులు బ్యాంకు నుండి తీసేదే కదా అని, ఆ మహిళ సి ఎస్ సి మనీ ట్రాన్స్ లేషన్ ఆన్లైన్ సర్వీస్ ని ఆశ్రయించి, పంటరుణం వచ్చిన 34 వేలకు బదులుగా రూ.30వేలు డ్రాచేసి ఇంటికి వెళ్లింది...వారం తరువాత అవసరాల నిమిత్తం, వేరే వ్యక్తులకు ఇస్తుండగా నకిలీ 500 రూపాయలను గుర్తించింది. తెచ్చిన 30 వేలతో, సిఎస్‌సి మనీ ఆన్లైన్ సెంటరు ముందు ఆందోళనకు దిగడంతో, పోలీసులు సెంటర్కు చేరుకుని, ఈ నెల 24న డబ్బులు ఇస్తున్న సిసి ఫుటేజ్ ని పరిశీలించి, డబ్బులు ఇచ్చిన వ్యక్తిహైమద్‌గా గుర్తించి, అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్ కి తరలించారు. హైమద్ 30 వేలు డ్రా చేస్తే 32 వేలు ఇచ్చాడని బాధితురాలు సుగుణమ్మ పోలీసులకు తెలిపింది. పూర్తి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# సంపూర్ణ ఆరోగ్యంతో పదవీ విరమణ పొందడం గొప్ప విషయం

**జిల్లా ఎస్‌పి కే. నారాయన్‌రెడ్డి**



పదవి విరమణ పొందిన వారిని సన్మానిస్తున్న జిల్లా ఎస్‌ఎ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 31, ప్రభాతవార్త: సంపూర్ణ ఆరోగ్యముతో పదవి విరమణ పొందడం అనేది గొప్ప విషయమని జిల్లా ఎస్‌పికే. నారాయన్‌రెడ్డి అన్నారు. సుదీర్ఘ కాలంగా పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు సేవలు అందించి శుక్రవారం పదవి విరమణ పొందుతున్న సబ్ ఇన్స్‌పెక్టరు మీర్‌ఫయాజ్ అలీ, జీవరత్నంల పదవి విరమణ కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి నారాయన్‌రెడ్డి అధ్వర్యంలో శాలువా, జ్ఞాపికలతోసత్కరించి భాజ భజంత్రీలతో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వం ఉద్యోగికిపదవి విరమణ తప్పక ఉంటుందని అన్నారు. ఇద్దరు అధికారులు విధుల పట్ల అంకితబావంతో ఉండి వారి పూర్తి సర్వీస్ కాలములో ఎటువంటిరిమార్క్ లేకుండా సంపూర్ణ ఆరోగ్యముతో పదవి విరమణ పొందడమనేది గొప్ప విషయమని అన్నారు. పోలీస్ డిపార్ట్‌మెంటులో పనిచేస్తు పదవివిరమణ పొందిన అధికారులు కూడా పోలీస్ కుటుంబములో భాగమేనని అన్నారు. పదవి విరమణ పొందిన అధికారులకు ఎద్దైన అవసరం ఉంటేనేరుగా సంప్రదించి మాట్లాడాలని అన్నారు సుదీర్ఘ కాలంగా పోలీస్ డిపార్ట్‌మెంటులో విధులు నిర్వహించి ప్రజలకు సేవ చేయడం దేవుడు ఇచ్చినవరమని, ఇకముందు అధికారులు తదుపరి జీవితమును కూడా తమ కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని, పోలీసుశాఖ నుంచిరావలసిన అన్ని బెనిపిట్స్‌లను అందించడం జరుగుతుందని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులకు వారి కుటుంబ సభ్యులకుశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ జ్యోతిర్మయి, ఏఆర్ డిఎస్‌పి వీరేష్, డిఎస్‌బి ఇన్స్‌పెక్టర్ డివిపి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ మండల అధ్యక్షురాలుగా కొత్తూరు వి రమణి



బిసి మహిళా మండల అధ్యక్షురాలు విరమణికి నియమాక పత్రం అందజేస్తున్న

తాండూరు టౌన్ జనవరి31, ప్రభాతవార్త :
తాండూర్ నియోజవర్గం బషీరాబాద్ మండల బిసి సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలుగా గొట్టిగకలాన్ గ్రామానికి చెందిన కొత్తూరు విరమణి ఎన్నికయ్యారు జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ విరమణికి నియామక పత్రాన్ని అందజేశారు ఈసందర్భంగారాజ్‌కుమార్‌మాట్లాడుతూ విరమణి గత కొన్ని సంవత్సరాలుగా మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని విరమణిలాంటిమహిళను బషీరాబాద్ మండల అధ్యక్షురాలుగా నియమించడం బిసి సంఘంకు అదనంగా బలాన్ని చేకూరుస్తుందని ప్రతి గ్రామంలో బిసిసంఘం కమిటీలను నియమించే సత్తా విరమణికి ఉందని జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సూచన మేరకు విరమణికి నియామక పత్రంఅందజేశామని రాజ్‌కుమార్ అన్నారు. అదేవిధంగా విరమణి మాట్లాడుతూ నాపై నమ్మకముతో బషీరాబాద్ మండల అధ్యక్షురాలుగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్‌కు రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్ కి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు ఈ సందర్భంగా మహిళ అధ్యక్షురాలుగా నియమితులైన విరమణికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా మహిళా అధ్యక్షురాలు మధులత శ్రీనివాస్ చారి అనిత నరసమ్మ మంజుల రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్ జిల్లా బీసీ నాయకులు గడ్డం వెంకటేష్ సోషల్ మీడియా ఇన్చార్జ్ బసవరాజ్ యువ నాయకులు జుంటుపల్లి వెంకట్ సయ్యద్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదల,క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకోవాలి

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**



అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకు స్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

యాలాల 31, ప్రభాతవార్త : విద్యార్థులు ప్రాథమిక దశలోనే మంచి లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా కృషిచేయాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, పట్టుదల అలవరుచుకుంటే సాధించనిదేమిలేదని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని, లక్ష్యాన్ని ఎమచుకొని అవిశ్రాంతిగా చదువుకొని భవిష్యత్తులో రాణించాలని మనోహర్‌రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం యాలాల మండలంలోని అగ్గనూర్, యాలాల జిల్లా పరిషత్ హైస్కూలకు విద్యా మరియు సంక్షేమ మౌళిక వసతుల కార్పోరేషన్ ద్వారా అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.54 లక్షల నిధులు మంజూరు అయ్యాయి, ఈశంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అథితిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలువిద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం సంతోషకరమన్నారు. అగ్గనూర్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన అభినందించారు. సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ సర్కార్ విద్యకు పెద్దపీఠ వేసిందని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు మార్కులు, పరీక్షలు అంటూ కాకుండా మంచి జ్ఞానాన్ని సంపాదించుకుంటేఎక్కడైనా జీవనం కొనసాగించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. యాలాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. మండలంలోని ప్రతి పాఠశాలలో అమనఆదర్శ పాఠశాలలను ఎంపిక చేసి కనీస, మౌళిక వసతులుకల్పించడం జరిగిందన్నారు. ఏ ఒక్క పాఠశాలలో పిల్లలు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సంక్షేమ హాస్టల్లలో విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ముఖ్యంగా విద్యాభివృద్ధిలో తాను ముంఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అధికారులు, నాయకులు, ఉపాధ్యాయ బృందం, ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు భూ పరిశీలన



కొడంగల్, జనవరి 31ప్రభాతవార్తకొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామ శివారులో సలార్ ప్లాంట్ ఏర్పాటుకు అధికారులు భూ పరిశీలన చేశారు. శుక్రవారం రుద్రారం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 151ను తహశీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీఓ ఉషశ్రీ పరిశీలించారు. సౌర విద్యుత్ ప్లాంట్లఏర్పాటుకురాష్ట్రప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. వ్యవసాయానికి కావాల్సిన విద్యుత్‌ను సోలార్ ద్వారా ఉత్పత్తి చేసేందుకు కృషి చేస్తుందన్నారు.

## దర్గాకు రహదారిపై చర్యలు తీసుకోవాలి

కొడంగల్, జనవరి 31ప్రభాతవార్త:కొడంగల్ పట్టణ శివారులోని షేక్ సాహెబ్ దర్గాకు దారి లేక పోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని మైనార్టీ నాయకులు ఎస్.ఎం.గౌసన్ అద్వర్యంలో శుక్రవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 888, 889లో వెనక బాగంలో దర్గాకు దారి ఉండేదని, కానీ ఇటీవలే దర్గా సమీపంలో ఓ వ్యక్తి భూమిని కొనుగోలు చేసి దర్గాకు వెళ్ళే దారిని బంద్ చేశారని తెలిపారు. సర్వే చేసి దర్గాకు వెళ్ళేందుకు దారి కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు రెండు రోజుల్లో అట్టి సర్వే నెంబర్‌లో సర్వే చేయిస్తామని తహశీల్దార్ తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మైనార్టీనాయకులుఅబ్దుల్‌కరీం, హదీ, సయ్యద్‌ఖైరత్‌అలీ ఖాద్రీ, ఎండీ, ఖాసీం, షబ్బీర్ అలీ, అహ్మద్ ఖాన్, సయ్యద్ ఇసాక్‌పాషఫా, జావేద్ హుస్సేన్, వాహెద్, రజ, అబ్దుల్ సత్తార్, అబ్దుల్ ఖాదర్, సయ్యద్ అబ్దుల్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి దేవాలయంలో పూజలు



ఆమనగల్లులో శ్రీకన్యకపరమేశ్వరిదేవి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఆమనగల్లు, జనవరి31, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలోని శ్రీ కన్యకపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో పలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. మహిళలు కుంకుమార్చన, హోమం, ప్రత్యేక పూజలు చేసి వాసవిమాతను స్మరించుకున్నారు. అనంతరం అమ్మవారి అగ్నికి ఆహుతి పూర్ణాహుని కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పండితులు శాస్త్రోక్తంగా జరిగిన వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రామ్మోహన్‌గుప్త, ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల నర్సింహ్మగుప్త, కోశాధికారి డాక్టర్ బికుమాండ్ల శ్రీనివాస్, మెండెం చంద్రశేఖర్‌గుప్త, అర్థం లక్ష్మయ్య, ఉప్పల శ్రీధర్, బిర్లకంటి కిషోర్, బుజ్జనరసింహ, కొరివిరమేశ్, తేజ, వర్దన్, జూలూరి నరసింహ్మ, శివకుమార్, నరసింహ, వాసు, మంచుకొండ విష్ణువర్ధన్ ఉన్నారు.

## మొయినాబాద్ మున్సిపాల్టీకి కొత్త కమిషనర్

**మహ్మద్ ఖాజా మొయిజుద్దీన్ శుక్రవారం బాధ్యతలు**

మొయినాబాద్, జనవరి 31, ప్రభాతవార్త : మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్‌గామహ్మద్‌ఖాజా మొయినోద్దిన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు, మొయినాబాద్ మున్సిపాల్టీలో పదోన్నతి పై మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా వచ్చి ఆయన మండల కేంద్రంలో బాధ్యతలు చేపట్టారు, మున్సిపాల్ అధికారులు ఆయనకు ఘణంగా స్వాగతం తెలియజేస్తు ఆయనకు సన్మాణించారు, ఈ సందర్బంగా ఆయన మండల మున్సిపాల్ అధికారులతో మాట్లాడుతూ వారితో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించారు, మున్సిపాలీటి పరిదిలో పారిశుద్ధ్యం, మంచినీటు, రోడ్లు, వీధిదీపాలు, ఇంకా మద్యంతరంగా ఆగిన పనులను గూర్చి వివరాలను అడిగి తెలుసుకున్నారు, నిరంతరం ప్రజలకు అవస్రతగా ఉండే వాటిని మొదటగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే చర్యలు తీసుకొవాలని అధికారులకు సూచించారు, ఈ కార్యాక్రమంలో మున్సిపల్ అదికారులు వెంకటేష్, సుదర్శన్, సిబ్బంది తధితరులు పాల్గోన్నారు.

## శ్రీశైలం బయలుదేరిన శివభక్తులు



: శ్రీశైల పుణ్యక్షేత్రానికి బయలుదేరిన శివస్వాములు

జిల్లెడు చౌదరిగూడ, జనవరి 31, ప్రభాతవార్త: శ్రీశైల భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి చెంతకు శివభక్తులు, స్వాములు పాదయాత్ర చేసుకుంటు బయలుదేరారు. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో గురుస్వామి కమ్మరి భూపాలచారి పూజలు నిర్వహించి పాద యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివస్వాములు మల్లికార్జున స్వామి చెంతకు చేరుకునేంతవరకు భక్తిశ్రద్ధలతో ఉండాలని ఆయన అన్నారు. స్వామివారి కృపాకటాక్షాలు పొందాలంటే నిష్టతో మెలగడం అవసరమని తెలిపారు. పాదయాత్రలో శివస్వాములు దాదాపు 300ల మంది, 125మంది శివభక్తులు పాల్గొన్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడికి ఘన సన్మానం



మండల అధ్యక్షుడు రాజును సన్మానిస్తున్న నాయకులు

జిల్లెడుచౌదరిగూడ, జనవరి31, (ప్రభాతవార్త): జిల్లెడుచౌదరిగూడ మండలానికి నూతనంగ ఎన్నికైన ఎదిర రాజుకు శుక్రవారం బీజెపి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు ఘనంగ సన్మాణించారు. ఈ సందర్బంగా ఆ పార్టీ చేనెత విభాగం రాష్ట్ర కన్వీనర్ మచ్చ సుధాకర్‌రావు మాట్లాడుతూ కష్టపడిపడి పనిచేస్తే పార్టీలో మాజంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. నిత్యం ప్రజల మద్యలో ఉంటు కార్యకర్తల సమస్యల సాధన కోసం కృషి చేస్తు అందిరికి కలుపుకుపోయే స్వాభావం ఉన్న వ్యక్తి రాజు అని ఆయన అన్నారు. రాజుకు మండల అధ్యక్షుడిగా ఎన్నిక చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. మండలంలో పార్టీని మరింత బలపరచాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కోనెరు శ్రీనివాస్, గూడస్వామి, బోయ కుర్మయ్య, అనిల్, రాజు. పర్వతాలు, మల్లేష్, లింగం, శ్రవన్, మహిందర్, వెంకటేష్, అంజనేయులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా విగ్రహ ప్రతిష్ఠాపన

మైసమ్మతల్లి, నవగ్రహాలు, కౌండిన్య మహార్షి విగ్రహా ప్రతిష్ఠ
-హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి, గోలి శ్రీనివాస్‌రెడ్డి, సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి, జైపాల్‌యాదవ్, చల్లా వంశీచంద్‌రెడ్డి,
-భారీ ఏర్పాట్లు చేసిన గౌడ సంక్షేమ సంఘం



ఆమనగల్లులో విగ్రహాప్రతిష్టాపన వేడుకల్లో పాల్గొన్న కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, జనవరి31, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణ సమీపంలోని కాటమయ్యగుట్టపై వెలసిన కంఠమేశ్వర దేవాలయం సన్నిధిలో శ్రీపబ్బతి ఆంజనేయస్వామి విగ్రహాప్రతిష్ట మహోత్సవం శాస్త్రోక్తంగా కన్నుల పండువగా సాగింది. పబ్బతి ఆంజనేయస్వామి విగ్రహా ప్రతిష్టతోపాటు శ్రీరేణుక ఎల్లమ్మతల్లి, శ్రీమైసమ్మతల్లి, నవగ్రహాలు, కౌండిన్య మహార్షి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఉత్సవాల చివరిరోజు శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, చల్లా వంశీచంద్‌రెడ్డి, ఠాకూర్ బాలాజీసింగ్, హుజుర్‌నగర్ సీఐ గజ్జె చరమందరాజుగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాటగీత నర్సింహ్మ, టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్, ఎక్సజ్ సిఐ బద్యానాథ్‌చౌదరి, తోపాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, పలు రంగాల ప్రముఖులు హాజరైన కంఠమేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ చుక్కా అల్లాజీగౌడ్ ఆధ్వర్యంలో అతిథులను నిర్వహకులు శాలువాతోసత్కరించి అభినందించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చుక్కా అల్లాజీగౌడ్, వైస్ చైర్మన్ పల్లె నారాయణగౌడ్, దూసకంటి యాదయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి, రవిందర్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, గజ్జె బాలకృష్ణగౌడ్, ఆలయ చైర్మన్ చుక్కా అల్లాజీగౌడ్, ప్రధాన కార్యదర్శి గంగ రవిగౌడ్ పర్యవేక్షణలోగౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు భక్తులకు కావలసిన ఏర్పాట్లను చేశారు. కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం ప్రతి నిధులుపల్లెనారాయణగౌడ్, దూసకంటియాదయ్యగౌడ్, గుండ్రాతి నరేష్ గౌడ్, గజ్జె బాలకృష్ణగౌడ్, మాజీ కోఆప్షన్‌మెంబర్ గజ్జె యాదమ్మ, శంకర్‌గౌడ్, అల్లాజీగౌడ్, పల్లెవెంకటయ్యగౌడ్, పల్లెశ్రీనివాస్‌గౌడ్, గుండ్రాతికుమార్‌గౌడ్, తాళ్ళ ఉమాపతిగౌడ్, తాళ్ళసందర్స్, సతీష్ చిన్న బాలకృష్ణ, చెదురువెల్లి సురేష్, సత్యం, గజ్జెకుమార్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్, చుక్క నిరంజన్‌గౌడ్, పల్లె శ్రీధర్‌గౌడ్, అరుకలి నిరంజన్, చుక్కసత్యం, బాల్



కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ టాస్క్ సిఇఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి